ప్రజాశక్తి
ఆదివారం 09 ఏప్రిల్ 2023

రికవరీ మేళాను పరిశీలిస్తున్న ఎస్పి సిద్ధార్థ్ కౌశల్

భారీ ఎత్తున సెల్‌ఫోన్లు రికవరీ

- 5వ విడతలో 1,427 ఫోన్లు స్వాధీనం
- ఎస్పి సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లాలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సంబంధించిన సెల్ ఫోన్లను భారీ ఎత్తున రికవరీ చేశామని కర్నూలు జిల్లా ఎస్పి సిద్ధార్థ కౌశల్ అన్నారు. శనివారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం పరిధిలోని జిల్లా పెరేడ్ మైదానంలో భారీ ఎత్తున ఫోన్ల రికవరీ మేళాను ఆయన నిర్వహించారు. బాధితులకు ఫోన్లను అందజేశారు. ఆయన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ.... ప్రస్తుతం ఐదో పెడతాలో రికవరీ చేసిన సుమారు రూ.4.5 కోట్ల విలువచేసే 1,427 ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఈ మొబైల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. అన్ని విడతల్లో కలిపి ఇప్పటి వరకు రూ.16.05 కోట్లు విలువ చేసే మొత్తం 7,154 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరి చేసి బాధితులకు అందజేశామన్నారు. మొదటి విడతలో 653 మొబైల్స్ (రూ. 1.2 కోట్లు), రెండవ విడతలో 1,064 మొబైల్స్ (రూ. 2.8 కోట్లు), మూడవ విడతలో 2,086 మొబైల్స్ (రూ. 2.5 కోట్లు), నాల్గవ విడతలో రికవరీ చేసిన 1,924 మొబైల్స్ (రూ. 5 కోట్ల 50 లక్షలు) ను రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. మొబైల్ రికవరీ అనేది భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే జరుగుతుండడం విశేషమన్నారు. కర్నూలు జిల్లా పోలీసులు 6 నెలల్లో 7 వేల 154 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో కర్నూలు పోలీసులు ఆదర్శంగా నిలిచారన్నారు. 5వ విడతలో దేశంలోనే కాకుండా సౌది అరేబియా నుండి కూడా మొబైల్ ఫోనులను రికవరీ చేసి బాధితులకు అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఎస్పి తెలిపారు. ఈ సారి కూడా ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, కేరళ, మహరాష్ట్ర తమిళనాడు, కర్నాటక, బీహార్, రాజస్థాన్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా బాధితులకు 408 ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడంతోబాధితులు ఆనందం వ్యక్తం చేశారన్నారు.

నాడు - నేడు డబ్బులు...

దోచుకున్నారా... మింగేశారా..?

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు - ఎపి విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆగ్రహం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాడు - నేడు కింద పాఠశాల రూప రేఖలను మారుస్తోంది. పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నాడు-నేడు కింద పాఠశాలకు రంగులు వేశారు. తరగతి గదిలో పాత గోడలు కనిపించడంతో నాడు-నేడు డబ్బులు దోచుకున్నారా.., మింగేశారా అని రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, మూడేళ్లలో విద్యారంగంపై రూ.35 వేల కోట్లు ఖర్చు చేసిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికే సొంతం అని రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మద్దికెర మండలం బురుజుల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, తుగ్గలి మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత హోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు విద్యార్థులకు చేస్తున్న బోధనా పద్ధతులను పరిశీలించారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను పాఠ్య ప్రణాళిక ప్రకారం బోధిస్తున్నారా లేదా పరిశీలించారు. విద్యార్థులతో క్లాస్ వర్క్ ఏ విధంగా చేయిస్తున్నారని పరిశీలించారు. విద్యార్థులు క్లాస్ వర్క్ చేయడం లేదని గుర్తించి ఆయన అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులతో క్లాస్ వర్క్ చేయించే బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉంటుందని హితవు పలికారు.. ఉపాధ్యాయులు నిర్దేశిత సమయంలో పాఠాలను విద్యార్థులకు బోధించాలని సూచించారు. 6 నుండి 10 వ తరగతి వరకు విద్యకు పునాది లాంటిదని, ఉపాధ్యాయులు ఆ తరగతుల్లో ఉన్న విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్లాస్‌లో నిర్వహించే పరీక్షల ఫలితాలను పిల్లల తల్లిదండ్రుల దృష్టికి తీసుకొని వెళ్లేలా చర్యలు తీసుకోవాలని డిఇఒ రంగా రెడ్డిని ఆదేశించారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అమలు చేయని పాఠశాల ఉపాధ్యాయులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని డిఇఒ రంగారెడ్డి పైఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో జిల్లాలోని 8వేల మంది ఉపాధ్యాయులు ఉండగా ఎన్ని పాఠశాలలను తనిఖీలు చేశారని అడగగా 500 ఉపాధ్యాయులు మాత్రమే తనిఖీ చేశానని నిర్లక్ష్య సమాధానం ఇచ్చారు. ఎంఇఒ మస్తాన్‌వలీ పాఠశాల తనిఖీలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. నాడు-నేడు ఫేస్ వన్ కింద మంజూరైన పాఠశాలను పరిశీలించారు. అందులో పాత గోడలు కనిపిస్తున్నాయని, గోడలకు రంగు లేకపోవడంతో నాడు-నేడు డబ్బులను దోచుకున్నారా.., మింగేశారా అని ప్రశ్నించారు. పిల్లల చదువు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.వేల కోట్లు ఖర్చు చేస్తూ ఉంటే మీరు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని విద్యాశాఖ అధికారులపై, ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషనర్ చెప్పిన వెంటనే ఆయనకు రిపోర్టు అందజేస్తారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా తాను చెప్పిన ఆదేశాలను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. పిల్లల భవిష్యత్తుతో చలగాటమాడుతున్నారని మండిపడ్డారు. డిఇఒ, డిప్యూటీ డిఇఒ, ఎంఇఒపై వారంలోపు పూర్తి సమాచారం సేకరించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పత్తికొండలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాల, తుగ్గలి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో పరీక్షల నిర్వహణ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి. ప్రతాప్ రెడ్డి, డిఇఒ రంగా రెడ్డి, సర్వ శిక్ష అభియాన్ పిఒ వేణు గోపాల్, ఎంఇఒ మస్తాన్‌వలి, తహశీల్దార్ విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డిఇఒపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

జెసిగా నారపరెడ్డి మౌర్య

- వికాస్ మర్మత్ నెల్లూరు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ...

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నారపరెడ్డి మౌర్యను నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జాయింట్ కలెక్టర్‌గా ఇక్కడికి బదిలీ అయినా వికాస్ మర్మత్ నెల్లూరు మున్సిపల్ కమిషనర్‌గా ఆగ మేఘాల మీద బదిలీ చేశారు. నారపరెడ్డి మౌర్య తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేయగా తిరిగి ఆమెను కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. గతంలో ఆమె ఉమ్మడి కర్నూలు జిల్లాలో జాయింట్ కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ బాధ్యతలను చేపట్టారు. రెండు రోజుల్లోనే ప్రభుత్వం ఉత్తర్వులను మార్పు చేయడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

బుక్ లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్

జగన్‌ను సిఎంగా దీవించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజలకు నిత్యం అండగా ఉంటూ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే తీసుకువచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ప్రజలను కోరారు. శనివారం ఆయన కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్స్‌తో కలిసి పంచలింగాల గ్రామంలో రెండవ రోజున గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి గడపకు వెళ్లి లబ్ధిదారులకు అందిన సంక్షేమం ఫలాల వివరాలను తెలియజేసే బుక్లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. కర్నూలు ఎంపిపి వాసు వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపిపి నేహమ్మ, జడ్‌పిటిసి ప్రసన్నకుమార్, సంపత్ కుమార్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

కోడుమూరులో జాబ్‌మేళా విజయవంతం

- 400 మందికి పైగా ఉద్యోగావకాశం

ప్రజాశక్తి-కోడుమూరు

కోడుమూరు కుడా ఛైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, ఇతర వైసిపి నేతల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళా విజయవంతమైంది. సుమారు 40 కంపెనీలు ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నాయి. కుడా ఛైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి నేతృత్వంలో సంధ్య విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సుమారు 700 మంది నిరుద్యోగయువతీ యువకులు పాల్గొన్నారు. సుమారు 400 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి ముఖ్యనాయకులు హాజరయ్యారు.

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో హర్షవర్ధన్‌రెడ్డి

విజయ్‌కు పితృవియోగం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సిపిఎం జిల్లా కమిటీ నాయకులు ఎం.విజయ్ తండ్రి నడిపి ఆంజనేయులు అకాల మరణం చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. నడిపి ఆంజనేయులు మృతదేహానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ , నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ, రామాంజనేయులు , రామకృష్ణ, ఆవాజ్ రాష్ట్ర నాయకులు నాయకులు ఎస్ఎ. సుభాన్ పలువురు తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ కుటుంబానికి వారు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఎపి జెఎసి అమరావతి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర కోశాధికారి మురళీకృష్ణ నాయుడు జిల్లా చైర్మన్ గిరి కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కెవైకె.కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం కర్నూల్ లో ఎపిజెఎసి అమరావతి ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు సమీపంలో నిరసన తెలియజేసిన అనంతరం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగులకు వేతనాల చెల్లింపుతో పాటు ఆర్థికపరమైన సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ఆర్థికపరమైన బిల్డింగులో ఉన్న ఉద్యోగుల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాజధాని ముట్టడికి వెనకాడేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజినీర్ల జిల్లా అధ్యక్షులు రవీంద్ర రెడ్డి ,డ్రైవర్ల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రావు , మునిసిపల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట రెడ్డి , గ్రామ వార్డ్ సచివాలయాల జిల్లా అధ్యక్షులు ప్రతాప్, రాముడు రామాంజనేయులు, నాగార్జున విఆర్ఎల సంఘం నాయకులు రవి, లోకేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

రాష్ట్ర అధ్యక్షులు వై.హరిబాబుతో జిల్లా నూతన కార్యవర్గం

ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కర్నూలు జిల్లా కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్థాపించిన ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కర్నూలు శాఖ కమిటీని రాష్ట్ర అధ్యక్షులు ఉపాసకులు వై.హరిబాబు ప్రకటించారు. శుక్రవారం కర్నూలు నగరంలో జరిగిన సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన హరిబాబు అంబేద్కర్ వాదులు బుద్ధిజం వైపు రావాలన్నారు. భారతదేశం బుద్ధమయం అయినప్పుడే అందరూ సంతోషంతో జీవిస్తారని అన్నారు. బుద్ధిజం శాస్త్రీయమైన మతం అని వక్తలు అభిప్రాయడ్డారు. నూతన జిల్లా కార్యవర్గంలో నాగమ్మ పూలే గౌరవ అధ్యక్షులు గా, జిల్లా అధ్యక్షులుగా పుసులూరి చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా రామలింగయ్య, కోశాధికారిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ రామాంజనేయులు ఎన్నికయ్యారు.30 మందితో ది బుడిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కర్నూలు జిల్లా శాఖ ఏర్పడింది.

సేవ చేసే వారిని ప్రోత్సహించాలి : టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సమాజంలో సేవా కార్యక్రమాలు చేసే వారిని ప్రోత్సహిస్తే మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టిజి.భరత్ అన్నారు. మహోదయ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఎదుట చలివేంద్రాన్ని టిజి భరత్ ప్రారంభించారు. ఏడు సంవత్సరాలుగా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోదయ సొసైటీ ద్వారా కర్నూలు నగరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అంతకుముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి టిజి భరత్ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాస్, సాయి దీపక్, శేషాద్రి, కార్తీక్, నరేష్, చిన్న, నారి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఎస్‌పిగా జి.కృష్ణకాంత్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

కర్నూలు జిల్లా కొత్త ఎస్‌పిగా జి.కృష్ణ కాంత్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం ఒఎస్‌డిగా పనిచేస్తున్నారు. 2017 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన 2021 జులైలో అల్లూరు సీతారామరాజు జిల్లా చింతూరు ఎఎస్‌పిగా నియమితుయ్యారు. 2022 నుంచి రంపచోడవరం ఒఎస్‌డిగా పని చేస్తున్నారు. ప్రస్తుతం ఆయనకు పదోన్నతి కల్పిస్తూ కర్నూలు జిల్లా ఎస్‌పిగా బదిలీ చేశారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా ఎస్‌పిగా పని చేస్తున్న సిద్ధార్థ కౌశల్‌ను అక్టోపస్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. కొత్త ఎస్‌పిగా జి.కృష్ణకాంత్ సోమవారం ఈనెల 10 బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుత ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ ఈలోగా రిలీవ్ అవుతారు.

ముందస్తు చర్యలు తీసుకోకుంటే ముప్పే ...

శివారు కాలనీల్లో ఇప్పటికే ఇబ్బందులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగర జనాభా ఆరు లక్షల పైమాటే రోజుకు 85 మిలియన్ లీటర్ల తాగునీరు అవసరం . 75 మిలియన్ లీటర్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. ఇంకా పది ఎంఎల్‌డి నీరు అవసరమున్నది. అయితే ప్రస్తుతం ఉన్నది 3,856 మిలియన్ లీటర్లే. సుంకేసుల బ్యారేజీలోనూ ఇదే పరిస్థితి . ఈ నీటి నిల్వలు రెండు నెలలు కూడా సరిపోవు. ఈ తరువాత దాహం తీర్చేది ఎలా? .ముం దస్తు చర్యలు చేపట్టక పోతే ఏప్రిల్ మధ్య నుంచే నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. తుంగభద్రడ్యాం నుంచి సుంకేసుల జలాశయానికి రావల్సిన మూడు టిఎంసిల తాగు నీటిని విడుదల చేయకపోతే ముప్పుతప్పదు. ప్రజాప్రతినిధులు మేల్కొని ముందుస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా శివారు కాలనీల అయిన పెద్దపాడు, మాదిరాజు నగర్, కల్లూరు శరీన్ నగర్లలో తీవ్ర నీటి సమస్య ఉన్నది. ఆయా కాలనీలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు.

జూన్ వరకు నీటికి ఇబ్బంది లేదు

జూన్‌వరకు నగరంలో తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేదు. ప్రస్తుతం ఎస్ఎస్ ట్యాంకు , సుంకేసుల రిజర్వాయర్‌లో నీరు పుష్కలంగా ఉంది. ఇటీవల అధికారులు పరిశీలించారు. ప్రస్తుతం కెసి కెనాల్ నీటి సరఫరా జరుగుతోంది. ఒక కెసి కెనాల్‌కు నీటి సరఫరా ఆగిపోతే నగరానికి సంబంధించి తాగునీటి కోసం ప్రత్యామ్నాయంగా గాజులదిన్నే నుంచి తెప్పించుకునేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశాం. అయితే గత మూడు సంవత్సరాలు వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి రాలేదని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. ఎస్ఎస్ ట్యాంకు , సుంకేసుల గాజుల దిన్నెలో నీరు పుష్కలంగా ఉంది.

ఎస్ఎస్ ట్యాంకును పరిశీలిస్తున్న కమిషనర్, ఇంజనీర్లు

రూ.82 కోట్లతో కర్నూలు నగరానికి సుంకేసుల నుండి పైప్ లైన్ ద్వారానీరు వృధా కాకుండా తీసుకువచ్చి అందించాలనే ఉద్దేశంతో 20 కిలోమీటర్ల పొడవునా పైపులైను పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు ద్వారా వేసే కార్యక్రమం జరుగుతుంది. 16 కిలోమీటర్లు పైప్ లైన్ వేయడం పూర్తయింది. మిగతా పనులు పూర్తి అయిన తర్వాత నగరానికి నీటి సమస్య లేకుండా చేస్తా మంటున్నారు. మునగాలపాడు వద్ద కొత్తగా 15 ఎంఎల్‌డి నీటి శుద్ధి కేంద్రం నిర్మాణంలో ఉంది. పెరుగుతున్న జనాభా కనుగుణంగా విస్త రిస్తున్న కాలనీల ప్రజలకు నీటి అవసరాలు తీర్చేం దుకు రూ.40 లక్షలు వెచ్చించి నాలుగు ప్రైవేటు ట్యాంకర్లు, 5 ప్రభుత్వ ట్యాంకర్ల ద్వారా వేసవిలో నీటిని సరఫరా చేస్తున్నాం. కర్నూలు నగరంలో 30 ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయి. కొత్తగా మరో 17 ఓవర్ హెడ్ ట్యాంకులు రూ.115 కోట్లు అమృత్ 2 ఓ నిధులతో నిర్మించనున్నాం. కర్నూలు నగరంలో 77,670 నీటి కొళాయిలు ఉన్నాయి. పబ్లిక్ ట్యాపులు 60 దాకా ఉన్నాయి. జగన్నాథం గట్టు దగ్గర హెచ్ఎంఎస్ఎస్ ద్వారానీటిని సరఫరా చేసుకొని డబ్ల్యూ టిపి నీటి శుద్ధి కేంద్రం 40ఎంఎల్‌డి కెపాసిటీతో ఒకటి చేపట్టుటకు ప్రభుత్వ అనుమతికి పంపాం. డిడ్కో గహాలకు సరఫరా చేసే 3 ఎం ఎల్ డి నీటిని అబ్బాస్ నగర్ ఇఎల్‌ఆర్ ద్వారా 26, 27 వార్డులకు నీటిని సరఫరా చేస్తున్నామంటున్నారు. వేసవిలో ఎక్కడ నీటి సమస్య ఉన్న నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం వారికి తెలియజేసినట్లయితే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామంటున్నారు.

కల్లూరుకు ప్రతిరోజు తాగునీరు ఇవ్వాలి
కె.ప్రభాకర్ ఆటో యూనియన్ నాయకుడు

కల్లూరు కార్పొరేషన్‌లో విలీనం అయి 23 ఏళ్లయినా నేటికీ రోజు విడిచి రోజు వర్షాకాలంలోనే నీరు వస్తుంది. వేసవిలో నాలుగు రోజులకు ఒకసారి వస్తుంది. పరిస్థితి దుర్భరంగా ఉంటోంది. కార్పొరేషన్ అధికారులకు ప్రతి రోజు నీటిని సరఫరా చేయాలి. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చేయాలి.

నీటి సమస్య పరిష్కారానికి బోర్లు వేయాలి
ధనలక్ష్మి-మాదిరాజు నగర్

మా ప్రాంతానికి రోజు విడిచి రోజు నీరు వస్తుంది. ఏమైనా సమస్య తలెత్తితే మూడు రోజులకు ఓసారి నీరు వస్తుంది. నగరంలో శివారు ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్లు వేసి ప్రజలు అనీటిని ఉపయోగించుకునే విధంగా చూడాల్సిన బాధ్యత నగరపాలక సంస్థపై ఉంది.

' జగనన్నే మాభవిష్యత్తు'ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

'జగనన్నే మా భవిష్యత్తు ' ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని కల్లూరు అర్బన్ 33 వ వార్డులో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే వార్డులోని ఇళ్లను సందర్శించి వారితో మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వారి కుటుంబానికి ఏ ఏ సంక్షేమ పథకాలు వస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్న కు మీ సంపూర్ణ మద్దతు తెలపాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం వారి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్‌ను అతికించి ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ మైతాపు నరసింహులు, వైసిపి నాయకులు రంగప్ప, జగదీష్, శేఖర్ రెడ్డి, కల్లూరు అర్బన్ జె సి ఎస్ ఇంచార్జ్, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతు రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గౌరుచరిత

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం : టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : వైసిపి నాలుగేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని టిడిపి పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కల్లూరు 28 వ వార్డ్ పందిపాడు గ్రామంలో రెండవ రోజు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ పర్యటించి వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కుంటున్నారో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పందిపాడు గ్రామ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శేఖర్ చౌదరి, పూల శివ శంకర్, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, అంజి చౌదరి, నాగరాజు, మాదేష్, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ యన్‌వి.రామకృష్ణ, టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, అర్బన్ నాయకులు ధనుంజయ, సంపతి లక్ష్మి రెడ్డి, దొడ్డిపాడు బాషా,లక్ష్మీపురం శేఖర్ కళ్యాణ్, దుపాడు లోకేష్, అభిమానులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం

- ఆవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్త - ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నికైన నూతన కార్యవర్గం

పేదల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యమని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్త, జనరల్ సెక్రటరీ మిర్యాల శ్రీధర్ తెలిపారు. శనివారం వాసవీ కల్యాణ మండపంలో ఆవోపా అఫీసియల్స్, ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో కర్నూలు విశ్వభారతి హాస్పిటల్ సౌజన్యంతో పేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మంది వైద్యం పరీక్షలు నిర్వహించారు. గుండె చికిత్స, కన్ను, ఇతర జబ్బులకు చికిత్సలు నిర్వహించారు. ఆపరేషన్లు అవసరమైన వారిని కర్నూలు విశ్వ భారతి ఆస్పత్రికి తరలించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంకదారు శ్రీనాథ్ గుప్త, జనరల్ సెక్రటరీగా మిర్యాల శ్రీధర్, ట్రెజరర్‌గా కురువళ్లీ రాఘవేంద్ర, మహిళా విభాగం అధ్యక్షులుగా బూదూరు సంగీత, సెక్రటరీగా టి.మమత, ట్రెజరర్‌గా హిమబిందు ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన ప్రమాణ స్వీకారానికి రాంబాబు, నిర్మల, శంకర్ హాజరయ్యారు.

నిరుపేదలకు వరం... వైఎస్ఆర్ బీమా

- వైసిపి నాయకులు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

నిరుపేదలకు వైఎస్ఆర్ బీమా వరం లాంటిదని వైసిపి నాయకులు గొర్లి నాగేశ్వర్ తెలిపారు. మండలంలోని దుద్ది గ్రామానికి చెందిన గొర్లి ఈరన్న శుక్రవారం ఆరోగ్యంతో మృతి చెందారు. శనివారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, మురళీమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ బీమా కింద మంజూరైన రూ.10 వేలను మట్టి ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగిలిన మొత్తాన్ని నామిని బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని వైసిపి నాయకులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి, మురళీమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచి కిష్టప్ప, నాయకులు గొర్లి ఈరేష్, లంబ తికయ్య, వాలంటీరు ఆనంద్ పాల్గొన్నారు.

ప్రచార పాదయాత్రను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలనపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య కోరారు. శనివారం ఎఐటియుసి నియోజవర్గ సమావేశాన్ని సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఎఐటియుసి తాలూకా అధ్యక్షులు వీరేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14 నుంచి 30 వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ... మేడే వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, ఎఐటియుసి తాలూకా కార్యదర్శి బాలరాజు పాల్గొన్నారు.

చిన్న నాగప్పకు ప్రదీప్ రెడ్డి నివాళి

ప్రజాశక్తి - మంత్రాలయం

విద్యుదాఘాతంతో మృతి చెందిన చిన్న నాగప్ప (45)కు వైసిపి రాష్ట్ర యువ నేత ప్రదీప్ రెడ్డి నివాళులర్పించారు. మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన చిన్న నాగప్ప శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందారు. శనివారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రదీప్ రెడ్డి రచ్చుమర్రి గ్రామానికి చేరుకుని చిన్న నాగప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.15 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు.

నాణ్యత పనులపై విచారణ చేపట్టాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని చిన్నహరివాణం, సంతేకుడ్లూరు గ్రామాల మధ్యలో ఏర్పాటు చేస్తున్న నూతన ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణ పనులపై అధికారులు విచారణ చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తిక్కప్ప డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం కోసం దళితులు 11 ఎకరాల సాగు భూములను విరాళంగా ఇచ్చారని తెలిపారు. అలాంటి భూమిలో నాణ్యత లేకుండా చేపడుతున్న పనులపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరారు. నాణ్యత లేని పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లను రద్దు చేసి, నూతన కాంట్రాక్టర్లకు అప్పగించాలని తెలిపారు. అధికారులు పర్యవేక్షణ కూడా రోజు విడిచి రోజు చేయాలని కోరారు. కాంట్రాక్టర్లు అధికారులకు ముడుపులు ఇస్తూ చేస్తున్న పనులకు బిల్లులు చేసుకుంటూ చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలతో రాజకీయ దుమారం

- అలా అనలేదంటూ ఎమ్మెల్యే వివరణ

ప్రజాశక్తి - ఆదోని రూరల్

ఆదోని నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులుగా ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి పేరుంది. అలాంటి పట్టున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్‌పై చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా నియోజకవర్గంలో దుమారం రేపాయి. ఆదోని నియోజకవర్గంలోని ఆరేకల్ గ్రామంలో శుక్రవారం జరిగిన 'జగనన్న నువ్వే మా భవిష్యత్తు' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ జనాలనుద్దేశించి మాట్లాడినట్లు వీడియో వైరల్ అయింది.

అసంతృప్తి వ్యక్తం చేసిన గోపాల్ రెడ్డి

ఇటీవలే వైసిపి సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఎమ్మెల్సీగా డాక్టర్ మధుసూదన్ ఎన్నిక ప్రక్రియ ముగియగానే ఈ ఆడియో బయటకు రావడంతో కొంత చర్చ సాగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజకీయంగా జగన్మోహన్ రెడ్డి పదవులు కేటాయించారని, ఓసీలైన రెడ్డి సామాజిక వర్గాన్ని విస్మరించారని ఆయన వెలగక్కిన ఆవేదన ఆడియో చక్కర్లు కొట్టింది. ఆ ఆడియోను కొందరు సోషల్ మీడియాలో పెట్టగా బాగా ట్రోల్ నడిచింది. 2004లో సాయి ప్రసాద్ రెడ్డి రాజకీయ ఎదుగుదల కోసం రెడ్డి సామాజిక వర్గం అండగా నిలిచింది. 2009లో స్వల్ప ఓట్ల తేడాతో ఎమ్మెల్యేగా ఓడినా అధికారంలో కాంగ్రెస్ ఉండడంతో సాయి ప్రసాద్ రెడ్డిదే హవా సాగింది. అప్పట్లో చంద్రకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి రెడ్డి, సంతేకుడ్లూరు ప్రతాపరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు ఎమ్మెల్యే వెంట ఉండి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 2014లో ఎమ్మెల్యేగా సాయి ప్రసాద్ రెడ్డి రెండోసారి గెలిచినప్పటి నుంచి రెడ్డి సామాజిక వర్గాన్ని దూరంగా ఉంచారని కొందరు వాపోతున్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మూడోసారి ఎమ్మెల్యేగా సాయి ప్రసాద్ రెడ్డి గెలిచారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో రెడ్డి సామాజిక వర్గాన్ని సాయి ప్రసాద్ రెడ్డి దూరం పెట్టారన్నది బాగా కనపడుతుందని పలువురు పేర్కొంటున్నారు. గోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చివరకు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి జోక్యం చేసుకొని గోపాల్ రెడ్డి చేత వివరణ ఇప్పించిన పరిస్థితి దాపురించింది. ఇదే విషయంపై ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డితో ఆరేకల్‌లో మీడియా మిత్రులు లేవనెత్తారు.

ముఖ్యమంత్రికి అనుభవం లేదని పేర్కొన్న ఎమ్మెల్యే

పార్టీ క్యాడర్‌ను, ఎమ్మెల్యేలను ఒకే తాటిపైకి తేవడంలో జగన్మోహన్ రెడ్డికి సరైన అవగాహన లేదని ఈ సందర్భంగా ఆయన బాహాటంగానే చెప్పారు. మరోసారి అవకాశం ఇస్తే పూర్తిస్థాయిలో న్యాయం చేస్తారని మాట పలికారు. ఆయన పలికిన ఈ వ్యాఖ్యలు మీడియాలో చక్కర్లు కొట్టాయి. బ్రేకింగ్ న్యూస్‌తో ఎమ్మెల్యే అసహనం అంటూ వైరల్‌గా మారింది.

ఆరా తీసిన అధిష్టానం

ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అధిష్టానం ఆరా తీసినట్లు తెలిసింది. ప్రస్తుతం వైసిపి అధిష్టానాన్ని ధిక్కరించి నలుగురు ఎమ్మెల్యేలు సస్పెన్షన్‌కు గురైన నేపథ్యంలోనే ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదే అదునుగా భావించిన ప్రతిపక్ష పార్టీలు ఎమ్మెల్యే మాట్లాడిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసి ప్రచారం చేశాయి. ఈ విషయంపై వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యేను అధిష్టానం ఆదేశించడంతో ఆయన కొంత గందరగోళానికి గురైనట్లు వైసిపి నాయకులు చెబుతున్నారు.

వివరణ ఇచ్చుకున్న ఎమ్మెల్యే

తమ కుటుంబానికి వైఎస్ఆర్ కుటుంబం రాజకీయం భిక్షం పెట్టిందంటూ తన తనదైన శైలిలో మాట్లాడుతూ శనివారం వివరణ ఇచ్చారు. సమావేశంలోనే మీడియా తన వ్యాఖ్యలను వక్రీకరించినట్లు మండిపడ్డారు. అందరికీ న్యాయం జరగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని చెప్పానే గాని అనుభవం లేదని, అసంతృప్తి ఉందని అనలేదని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు నియోజకవర్గంలో రాజకీయ దుమారం రేపాయి. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్ల ఆ వ్యాఖ్యలు చేయడం దేనికి సంకేతమంటూ రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో సీటు ఇస్తున్నారా లేదా అనే ఆందోళనతో మాట్లాడారా అన్న కోణంలో కూడా చర్చ నడుస్తోంది.

ప్రజలు జగన్‌నే కోరుకుంటున్నారు...

గోనెగండ్లలో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

ప్రజాశక్తి - గోనెగండ్ల

సంక్షేమ పథకాల లబ్ధి వివరిస్తూ గడపగడపకు వెళ్లినా, గత టిడిపి ప్రభుత్వం, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం చేసినది వివరించి భవిష్యత్తు గురించి వాకబు చేసినా సంక్షేమ పాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని కురువపేట, లక్ష్మీపేటలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో 'జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత టిడిపి, ప్రస్తుత వైసిపి పాలనలోని తేడాలను వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా తదితర ప్రశ్నలు అడుగుతూ వారి సమాధానాలు ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేసుకున్నారు. ప్రజల అనుమతితో వారి ఇంటి గోడలపై 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్ అతికించారు. ఎంపిపి నసురుద్దీన్, నాగేష్ నాయుడు, మండల యూత్ ప్రెసిడెంట్ బందె నవాజ్, జెసిఎస్ మండల కన్వీనర్ మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బి.మన్సూర్, మురళీ నాయుడు, మండల కన్వీనర్ దొరబాబు నాయుడు, కాశీ విశ్వనాథ్ రెడ్డి, పద్మనాభం, బగిలి రఫీ పాల్గొన్నారు. **కర్నూలు** నగరంలోని 36వ వార్డు పెద్దపాడు గ్రామంలో రెండోరోజూ డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగన్' నిర్వహించారు. వైసిపి యూత్ నాయకులు అక్కిమి హనుమంతురెడ్డి, బీచుపల్లి, నడిపి ఎల్లయ్య, మద్దిలేటి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని 11వ వార్డులో 'జగనన్నే మా భవిష్యత్తు, నమ్మకం' నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఎర్రకోట జగన్మోహన్ రెడ్డిని వార్డు నాయకులు క్రేన్‌తో భారీ గజమాలతో సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నకు మద్దతుగా ఉండాలని కోరారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, వైసిపి పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, కౌన్సిలర్ శివ ప్రసాద్, మన్సూర్ బాషా, గట్టు రఫీక్, రసూల్, హయత్ అలీ, మాబాష, గట్టు ఖాజా, సూరి, రజాక్, వడ్డె రంగన్న, మెకానిక్ బాష, ఫరూక్, నరేష్, ఉదయ్ పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని మూడు గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని సింగరాజన్నహళ్లి, పరమాన్ దొడ్డి తండా, సుంకేశ్వరి గ్రామాల్లో ఇంటింటికి తిరిగారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ నాయకులు విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న స్టిక్కర్లు అతికించి 8296082960 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించారు. అలాగే మండలంలోని మాలపల్లి గ్రామంలో అడ్వకేట్ గురురాజారావు నేతృత్వంలో కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించారు. కన్వీనర్ కెపి.వీరేష్, నాయకులు ఈరన్న, నరసింహులు, భీమసేన, రాముడు, ఉచప్ప పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని కల్లుకుంట బీసీ కాలనీలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం ప్రచురించిన ప్రశ్నలకు జవాబులు రాబట్టారు. రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచి డాక్టర్ ఇస్మాయిల్, మాజీ ఎంపిపి రఘురాం, డీలర్ నర్సింగప్ప పాల్గొన్నారు.

పెద్దపాడులో...

ఎమ్మిగనూరులో ప్రచారం నిర్వహిస్తున్న జగన్మోహన్ రెడ్డి

మంత్రాలయంలో పర్యటిస్తున్న నాయకులు

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న లక్కీ టు బ్రదర్స్ రాంపుల్లయ్య యాదవ్, గోపీనాథ్ యాదవ్

ఘనంగా భీమలింగేశ్వర స్వామి రథోత్సవం

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని బెల్డోన గ్రామంలో శనివారం సర్పంచి కరివేముల సావిత్రి భర్త గోవిందు, గ్రామ పెద్దలు, రామనాథ్ స్వామి ఆధ్వర్యంలో భీమ లింగేశ్వర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. వేకువ జామున ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం వేలాదిమంది సమక్షంలో రథోత్సవం నిర్వహించారు. భీమలింగేశ్వర స్వామి రథోత్సవానికి ముఖ్య అతిథులుగా లక్కీ టు బ్రదర్స్, టిడిపి సీనియర్ నాయకులు రాంపుల్లయ్య యాదవ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్ యాదవ్, బెల్డోనా గోపాల్, మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్, టిడిపి ఆలూరు కన్వీనర్ అశోక్ యాదవ్, రాము యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

In the Court of the Hon'ble Junior Civil Judge: Kalyandurg

I.A.No.117/2022 in O.S.No.50/2022

Between:

Golla Mahaboob Sab @ G.Mabu Sab ...Petitioner/Plaintiff

And

K.Giri @ K.Giriyappa ...Respondant/Defendant

To,

K.Giri @ K.Giriyappa S/o K.Thippeswamy, Residing at D.No.9A-123, Sowbhagya Theatre Road, Gareeb Nagar, Kalyandurgam, Anantapur Dist. Now Residing at, Pathikonda Village & Kurnool Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 09-05-2023 వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

కె.మల్లికార్జున, పిటీషనరు తరుపు వకీలు
కళ్యాణదుర్గం, సెల్:9440516511.

In the court of the II Addl. DIST. JUDGE : : Cum :: MOTOR VEHICLE ACCIDENT TRIBUNAL : Kurnool At Adoni

MVOP.NO. 33/2018

Between:-

THATIKONDA Lakshmanna ....Petitioner

Versus

1) Ramadas motor transport pvt ltd rep by its MD
2) Oriental insurance co. Rep by Branch manager, suryapeta
3) Khader basha s/o kareem sab, R/o polekallu village of c.belgal mandal ....respondents

NOTICE

పై కేసులో కనబరచిన పిటిషనర్,ముగ్గురు ప్రతివాదులపై యాక్సిడెంట్ క్లెయిమ్ కొరకు పిటిషన్ వేసియున్నారు. పైన తెలిపిన ప్రతివాదులలో 3వ ప్రతివాది అయిన మీరు 03-05-2023 వ తేదీన ఖుద్దున గాని లేదా వకీలు ద్వారా కాని హాజరు అయ్యి సమాధానము వేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. అట్లు చేయని యెడల కోర్టు వారు మీకు విరుద్ధముగా తీర్పు ఇవ్వగలరని తెలియజేయడమైనది.

Moinuddin Patel
T.L.V.S. Sharma
Advocates for Petitioner

In the court of the II Addl. DIST. JUDGE : : Cum ::MOTOR VEHICLE ACCIDENT TRIBUNAL : Kurnool At Adoni

MVOP.NO. 37/2018

Between:-

KURUVA ERANNA. ....Petitioner

Versus

1) Pinjari Dastagiri,Owner, Nandavaram village and mandal
2) Sriram general insurance co. Rep by Branch manager, jaipur
3) Boya Shiva s/o Balanna , Driver, R/o Nandavaram village and Mandal ....respondents

NOTICE

పై కేసులో కనబరచిన పిటిషనర్,ముగ్గురు ప్రతివాదులపై యాక్సిడెంట్ క్లెయిమ్ కొరకు పిటిషన్ వేసియున్నారు. పైన తెలిపిన ప్రతివాదులలో 3వ ప్రతివాది అయిన మీరు 17-05-2023 వ తేదీన ఖుద్దున గాని లేదా వకీలు ద్వారా కాని హాజరు అయ్యి సమాధానము వేసుకోవలసినదిగా తెలియజేయడమైనది. అట్లు చేయని యెడల కోర్టు వారు మీకు విరుద్ధముగా తీర్పు ఇవ్వగలరని తెలియజేయడమైనది.

Moinuddin Patel
T.L.V.S. Sharma
Advocates for Petitioner

IN THE COURT OF THE I ADDL. DISTRICT JUDGE AT :: NALGONDA

A.S.No. **24** OF **2021**

BETWEEN:

G.A. Christopher. ...Appellant.

AND

Gona Richards and others. ...Respondents.

To,

R6. Dasari Vayeeleena W/o Willson, Aged: 70 years, Occ: Retd., Employee, C/o D. Willson Chemical Engineer, Sri Rayalaseema Paper Mill, Adoni Town. Kurnool District.

Take notice that the Petitioner/ Appellant has filed the above appeal aggrieved by the Decree and Judgment passed by the Senior Civil Judge, Nalgonda in O.S.No.l72/2010 dated 25-01-2021 and the above matter is posted to 05-06-2023 for your appearance.

Hence, you are hereby directed to appear in persons or through an Advocate before the Court on **05-06-2023** at **10-30** A.M., without fail, failing which the matter will be decided against you as per law.

//BY ORDER OF THE COURT//

Nalgonda, Dt.: 08 -04-2023.

NUKALA NARASIMHA REDDY,
NUKALA SANDHYA RANI,
ADVOCATES:
NALGONDA. Enrollment No.TS-360/1991
Nethajinagar, Sri Venkatesha Nilyam,
Ramagiri, Nalgonda - 508 001.
Cell : 9440335523

"మిషన్ వాత్సల్య'ను వినియోగించుకోండి'

ప్రజాశక్తి - చిప్పగిరి

బడుగు, బలహీన వర్గాల్లో తల్లిదండ్రులు లేని అనాథలు, అభాగ్యులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన 'మిషన్ వాత్సల్య' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన సూచించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ పథకానికి తల్లిదండ్రులు కోల్పోయిన వారు, తల్లి లేక తండ్రిని కోల్పోయిన, విడాకులు పొందిన తల్లిదండ్రులు ఉన్న వారు, కుటుంబం వదిలివేసిన, తల్లిదండ్రులు ప్రాణాంతక వ్యాధి బారిన పడిన వారు అర్హులని తెలిపారు. బాలుడు లేక బాలిక జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, తల్లిదండ్రుల ఆధార్ కార్డు, తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రం, గార్డియన్ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బాలిక పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, చదువుతున్న స్కూల్‌లో స్టడీ సర్టిఫికెట్ అందజేయాలని చెప్పారు. ఆదాయం రూ.72 వేలు మించకూడదన్నారు. బ్యాంకు అకౌంట్ వివరాలు దరఖాస్తులో పొందుపరచాలని తెలిపారు. ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు ఫారాన్ని ఆలూరు ఐసిడిఎస్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సచివాలయ సిబ్బంది, అధికారులు ఈ పథకంపై నిరుపేదలకు అవగాహన కల్పించాలని కోరారు. 8179958485 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

రక్త దానం చేసి ప్రాణ దాతలు కండి : ఎస్ఎఫ్ఐ

హోళగుంద : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున కోరారు. శనివారం ఆదోని ఏరియా ఆస్పత్రిలో హోళగుంద మండలంలోని చిన్నహ్యాట గ్రామానికి చెందిన గర్భిణీకి 'ఓ' పాజిటివ్ రక్తం కావాలని కోరడంతో స్పందించిన మల్లికార్జున రక్తదానం చేశారు. ఇలా రక్తదానం చేయడం ఇది 5వ సారి అని, యువత రక్తదానం చేయడంలో ముందుకు రావాలని కోరారు.

గోసంరక్షణ శాలకు విరాళం

మంత్రాలయం : శ్రీరాఘవేంద్రస్వామి మఠం నిర్వహణలో ఉన్న గో సంరక్షణ శాలకు రూ.లక్ష విరాళం ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ వెంకటేష్ జ్యోషి తెలిపారు. శనివారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరుకు చెందిన భక్తుడు అనీష్ కుమార్ మంత్రాలయం చేరుకున్నారు. దర్శనానంతరం గో సంరక్షణ శాలకు విరాళం అందజేశారు.

అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

- ఉత్సవ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - నందవరం

ఈనెల 14న పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో వేలాది మందితో చేపట్టే బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. శనివారం మండలంలోని హాలహర్వి, ఇబ్రహీంపురం, నది కైరవాడి, సజీవపురం, నాగులదిన్నె గ్రామాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేశారు. ప్రతి దళితవాడలోనూ అంబేద్కర్ జయంతి ఉత్సవ గోడపత్రికలను విడుదల చేశారు. ఇంటింటికీ వెళ్లి అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రాలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవసహాయం, కోకన్వీనర్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ మాట్లాడారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఉపాధ్యాయులు ఎరుకల కృష్ణ అధ్యక్షతన జరిగే బహిరంగ సభకు రాజకీయాలకు అతీతంగా తరలిరావాలని కోరారు. ఈనెల 14న ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని ఎంబి చర్చి దగ్గర గల ఆది ఆంధ్ర పాఠశాల నుంచి సభా స్థలం తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ, వందలాది డప్పులతో డప్పుల దరువు, కర్రసాము విన్యాసాలతో ప్రదర్శన చేపడుతున్నట్లు తెలిపారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకవీడు రాజు, మాల పూజారి నాగప్ప పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండకు చెందిన రామాంజనేయులు (35) గతవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో స్నేహితులు, సన్నిహితులు కలిసి రూ.3,33,200 కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. మృతుడు రామాంజనేయులుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడు పెట్రోల్ బంకులో పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. తోటి స్నేహితులందరూ కలిసి మిత్రుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు.

నడయాడే రాఘవేంద్రులుగా శ్రీసుశమీంద్రతీర్థుల కీర్తి

- శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీసుశమీంద్రతీర్థులు నడయాడే రాఘవేంద్రులుగా కీర్తి గడించారని శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు కొనియాడారు. శనివారం శ్రీసుశమీంద్రతీర్థుల సమారాధన సందర్భంగా శ్రీమఠంలోని ఊయల మండపంలో ఆయన మాట్లాడారు. శ్రీసుశమీంద్రతీర్థుల తీర్థులు శ్రీమఠం అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో మృత్తికా బృందావనాలను స్థాపించారని చెప్పారు.

వైభవంగా శ్రీసుశమీంద్రతీర్థుల స్వర్ణ రథోత్సవం

శ్రీమఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీసుశమీంద్రతీర్థుల స్వర్ణ రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీసుశమీంద్రతీర్థుల ఆరాధన సందర్భంగా ఆయన చిత్రపటాన్ని స్వర్ణ రథోత్సవంపై ఉంచి పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు పుష్పాభిషేకంతో మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో ఊరేగించారు.

పంచామతాభిషేకం

శ్రీమఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీసుశమీంద్రతీర్థుల బృందావనానికి పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. శ్రీసుశమీంద్రతీర్థుల బృందావనాన్ని నిర్మాల్యం చేసి పండితుల వేద మంత్రాలతో, మంగళ వాయిధ్యాల నడుమ తులసి అర్చన, పంచామృతాభిషేకం వంటి పూజలతో మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం బృందావనాన్ని వెండి కవచాలతో, పుష్ప హారాలతో అలంకరించారు.

ఘనంగా టిటిడి పట్టు వస్త్రాల ఊరేగింపు

శ్రీమఠంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తెచ్చిన పట్టువస్త్రాలను ఘనంగా ఊరేగించారు. శ్రీసుశమీంద్రతీర్థుల ఆరాధన మహోత్సవం సందర్భంగా టిటిడి జెఇఒ వీరబ్రహ్మేంద్ర తిరుమల నుంచి తెచ్చిన పట్టు వస్త్రాలకు శ్రీమఠం ప్రధాన ఆర్చి నుంచి శ్రీమఠం ఎఎఒ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేష జ్యోషి, ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతిఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళ వాయిధ్యాల నడుమ శ్రీమఠం ప్రాకారం చేరుకోగా జెఇఒ నుంచి పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు పట్టు వస్త్రాలు గల పళ్లెంను తలపై పెట్టుకుని రాఘవేంద్రస్వామి బృందావనానికి చేరుకున్నారు. అనంతరం శ్రీసుశమీంద్రతీర్థుల బృందావనానికి సమర్పణతో మంగళ హారతులు ఇచ్చారు. జెఇఒ వీరబ్రహ్మేంద్ర దంపతులకు కూడా పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల మెమెంటో అందజేశారు. శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల ద్వారపాలక అనంతస్వామి, సహాయక పిఆర్ఒ హొన్నాళ్లి వ్యాసరాజాచార్, సిఆర్ఒలు విజయీంద్రాచార్, సిబ్బంది ప్రకాష్ రావు, భీమసేన, శ్రీగురు సార్వభౌమ సంస్కృత విద్యాపీఠం విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వాదిరాజాచార్, ప్రిన్సిపల్ రమణారావు పాల్గొన్నారు.

శ్రీసుశమీంద్రతీర్థుల బృందావనానికి

హోరాహోరీగా ఎద్దుల రాతిదూలం పోటీలు

ప్రజాశక్తి-ఆలూరు

పట్టణంలోని శ్రీబెళ్లిగుండు ఆంజనేయ స్వామి రథోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ఎద్దుల రాతి దూలం పోటీలు హోరాహోరీగా సాగాయి. శనివారం ఉదయం బెళ్లిగుండు ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ మొదటి బహుమతి రూ.10,116, రెండో స్థానంలో నిలిచిన నాగార్జున ఎద్దులకు తుంబలబీడు సర్పంచి సోమలింగమ్మకు రూ.5,116 అందించారు. అలాగే ఎద్దుల గిరక బండి పోటీల్లో పల్లకొండ శ్రీనివాసులు ఎద్దులు మొదటి బహుమతి రూ.10,116లను దేవాలయ కమిటీ సభ్యులు అందించారు. రెండో స్థానంలో నిలిచిన క్షేత్ర గుడి కొండయ్య ఎద్దులకు రూ.5,116లను మేస్త్రీ మల్లికార్జున, మూడో బహుమతి నెరణికి ఈరన్న ఎద్దులు రూ.3,116లను కాంట్రాక్టర్ హంపయ్య అందజేశారు. దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాస రెడ్డి, జె.మల్లికార్జున, రఘునాథ్ రెడ్డి, సిద్ధాలింగయ్య స్వామి, లోకన్న గౌడ్, మాజీ సర్పంచి వెంకటేశ్వర్లు, ఎం.మల్లికార్జున పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఈస్టర్ డే సందర్భంగా ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు ప్రిన్స్ వహాబ్ పేద అనాథ పిల్లలకు శనివారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లను పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈస్టర్ పండగ సందర్భంగా అనాథ పిల్లలకు నూతన వస్త్రాలు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి ఆశ్రమాన్ని నడుపుతున్న నిర్వాహకులను అభినందించారు. పిల్లలందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సింగనేటి ప్రతిభ భారతి, నరసన్న మాట్లాడుతూ... అనాథ పిల్లల కోసం వస్త్రాలు అవసరమని అడగగానే స్పందించి ముందుకొచ్చి అందజేసిన వహాబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యులు సంతోషమ్మ, నరసన్న, మాదిగ ప్రసాద్, కులుమాల మహేష్, విశ్వనాథ్, సోను, తారక్ పాల్గొన్నారు.

వస్త్రాలు పంపిణీ చేస్తున్న వహాబ్

ఎస్‌ఐ మౌళి బాష మృతి

మృత దేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించిన జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా కేంద్రంలోని నంద్యాల 3వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ దూదేకుల మౌళి బాష గుండె పోటుతో మృతి చెందారు. శుక్రవారం రాత్రి దూదేకుల మౌళి బాషకి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఇండస్ హాస్పిటల్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి 10 గంటలకు ఇండస్ హాస్పిటల్లో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి పెద్ద కొట్టాల గ్రామంలోని ఎస్సై ఇంటి వద్దకు వెళ్లి ఎస్సై మృతదేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీస్ డిపార్ట్మెంట్ లో 36 సంవత్సరాలుగా సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించి హఠాత్తుగా గుండె పోటుతో మృతి చెందడం పట్ల ఎస్పీ విచారం వ్యక్తం చేశారు. మంచి ఆఫీసర్‌ని కోల్పోయమన్నారు. కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని, పోలీస్ డిపార్ట్మెంట్ తరపున మౌళి బాష కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చిన నేరుగా తనను సంప్రదించవచ్చునని, ప్రభుత్వం నుంచి ఈ కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్ త్వరగా మీకు అందించేందుకు ప్రయత్నిస్తానని కుటుంబ సభ్యులకు ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఎస్ఐ మౌళిబాష మృతదేహానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి

మౌళి బాష మృతదేహాన్ని సందర్శించిన వారిలో నంద్యాల టౌన్ డిఎస్పి సి.మహేశ్వర్ రెడ్డి, నంద్యాల 3 టౌన్ సిఐ నరసింహులు, తాలూకా రూరల్ సీఐ రవీంద్ర, ఎస్సై నాగరాజు, 3 టౌన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' సిబ్బంది ఉక్కిరిబిక్కిరి

- సర్దుబాటు పేరుతో ఇతర జిల్లాలకు బదిలీలు
- ఉమ్మడి జిల్లా నుండి భారీగా టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్‌లు తరలింపు
- ఉపాధి పనులు కుంటుపడే అవకాశం



ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఉమ్మడి జిల్లాలో నుండి ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఏపీఓలుగా పనిచేస్తున్న సిబ్బందిని భారీగా ఇతర జిల్లాలకు పంపిస్తున్నారు. వర్క్ అడ్జెస్ట్‌మెంట్ పేరుతో ఇతర జిల్లాల్లో టెక్నికల్ అసిస్టెంట్లు కొరత ఉందనే ఉద్దేశంతో కర్నూలు, నంద్యాల జిల్లాలతో పాటు అనంతపురం, కడప ఉమ్మడి జిల్లాల నుండి టెక్నికల్ అసిస్టెంట్లను ఉభయ గోదావరి, కాకినాడ వైజాగ్, అనకాపల్లిలకు బదిలీపై పంపిస్తున్నారు. అప్రాంతాల్లో టెక్నికల్ అసిస్టెంట్లు కొరత ఉందని అందుకే ఈ జిల్లాలో అదనంగా ఉన్న సిబ్బందిని కోస్తా ఉత్తరంధ్ర జిల్లాలకు పంపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. నంద్యాల జిల్లా నుండి 74 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, ఒక ఏపీఓ, 40 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, కాగా కర్నూలు జిల్లా నుండి 75 మందిని ఇక్కడి నుండి ఆ జిల్లాలకు పంపెందుకు ముమ్మరంగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇప్పటికే ఏప మండలాల్లో సిబ్బంది ఎక్కువగా ఉన్నారనే సమాచారాన్ని అధికారులు సేకరించే పనిలో పడ్డారు. ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ఉపాధి హామీ పథకం అమలుకు ప్రతి వేయి మంది ఉపాధి కూలీలకు ఒక టెక్నీకల్ అసిస్టెంట్ పర్యవేక్షణలో పని చేయించాల్సి ఉంటుంది. ప్రతి మండలానికి ముగ్గురు టెక్నీకల్ అసిస్టెంట్‌లు ఉండాలి కానీ ఇక్కడ ప్రతి మండలానికి అదనపు సిబ్బంది ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొంటుండగా సిబ్బంది మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బదిలీల్లో మహిళా సిబ్బందికి, దివ్యాంగులకు స్పావుజ్ కేసులకు మినహాయింపు ఇచ్చారు. దీని వలన సీనియర్స్‌గా ఉన్న టెక్నీకల్ అసిస్టెంట్‌లు అక్కడికి వెళ్లడంతో జూనియర్స్‌గా మరే అవకాశం ఉంటుందని ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ పని చేస్తున్న సిబ్బందిని ఇతర జిల్లాలకు పంపడంపై వారిలో నిరసన వ్యక్తం అవుతోంది. ఇదిలా ఉండగా ఎంతో అనుభవం ఉన్న టెక్నీకల్ అసిస్టెంట్‌లను, కంప్యూ టర్ ఆపరేటర్లను వర్క్ అడ్జెస్ట్ సర్దుబాటు కింద ఇతర జిల్లాలకు తీసుకెళ్ళుతే ఇక్కడి పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎంతో నైపుణ్యం కలిగిన సిబ్బందిని ఒకేసారి ఎక్కువ మందిని పంపడం వలన ఆ ప్రభావం ఉమ్మడి జిల్లాల్లో తప్పక పడుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఉపాధి పనులకు బ్రేక్‌పడే అవకాశాలు లేకపోలేదని సిబ్బంది నుండి విమర్శలు వస్తున్నాయి. చాలీచాలని జీతాలు కాంట్రాక్టు ఉద్యోగులు సుదూర ప్రాంతాలకు పంపిస్తే ఎలా పనిచేయాలని టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు వాపోతున్నారు. ఇక్కడి నుండి అక్కడికి రావాలన్నా.. పోవాలన్నా.. రెండు రోజులు పడుతుందని, తక్కువ జీతంతో అక్కడే ఉండాలంటే జీవనం గడవడం కష్టం అవుతుందన్నారు. ఇక్కడ నుండి సిబ్బంది పోవడం వలన ఈ జిల్లాలో ఉన్న సిబ్బందిపై పనిభారం పెరుగుతుందనే అభిప్రాయం మరి కొందరిలో వ్యక్తం అవుతోంది. గతంలో జిల్లా యూనిట్‌గా ఉండేది. ఇప్పుడు స్టేట్ యూనిట్‌గా తీసుకోవడం వలన ఒక ప్రాంతం నుండి ఉద్యోగులను మరో ప్రాంతానికి సర్దుబాటు చేసే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

ఉపాధి పనులు తగ్గుతాయి

జిల్లాలో ఉపాధి పనులలో టెక్నికల్ అసిస్టెంట్లను కంప్యూటర్ ఆపరేటర్లను కుదించి ఇతర జిల్లాలకు సర్దుబాటు పెడితే పంపడం సరైనది కాదు. నంద్యాల జిల్లాలోని టెక్నికల్ అసిస్టెంట్ల కొరత, కంప్యూటర్ ఆపరేటర్ల కొరత తీవ్రంగానే ఉంది. టెక్నికల్ అసిస్టెంట్లు మూడు, నాలుగు గ్రామాలకు కలిపి ఒక టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ స్థాయిలో ఉంటున్నారు. దీని వలన కూలీలు చేసిన పనులు వారం వారం కొలతలు వేయడం లేదు. ఫలితంగా ఉపాధి పనులు చేసిన కూలీలకు రెగ్యులర్‌గా బిల్లులు పడడం లేదు. ఇదిలా ఉంటే కంప్యూటర్ ఆపరేటర్లలో సంఖ్య కూడా నామమాత్రంగానే ఉంది. వారిని కూడా ఇతర ప్రాంతాలకు పంపితే ఇక ఉపాధి కూలీల పరిస్థితి అగోమ్యగోచ్యంగా ఉంటుంది. కంప్యూటర్ ఆపరేటర్ ప్లే స్లిప్ ఇస్తేనే బ్యాంకులో వీరికి డబ్బులు వేస్తారు. ఇప్పటికే కంప్యూటర్ ఆపరేటర్లు చాలా చోట్ల లేరు. ఉన్నవారిని ఇతర ప్రాంతాలు పంపిస్తే ఉపాధి పనులకు బ్రేకే పడుతుంది. కాబట్టి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, పూర్తిస్థాయిలో టెక్నికల్ అసిస్టెంట్లను కంప్యూటర్ ఆపరేటర్లను నియమించి ఉపాధి పనులు సజావుగా జరిగేలా చూడాలి.

- ఎం. నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు.

పొన్నాపురం కాలనీ

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వండి : సిపిఎం

శిల్పా మోహన్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, బాధితులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని పొన్నపురం కాలనీలో గత 30 సంవత్సరాల నుంచి ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మించుకొని ఉన్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు మాజీ మంత్రివర్యులు శిల్పా మోహన్ రెడ్డిని కోరారు. శనివారం మాజీ మంత్రి నివాసంలో సిపిఎం పట్టణ కార్యదర్శి నరసింహులు ఆధ్వర్యంలో బాధితులు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు.పలు సమస్యలను ఆయన దష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి వెంటనే ఎమ్మార్వో శ్రీనివాసులును పిలిపించి భాధితుల సమస్యను వెంటనే పరిష్కరించి వీరికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సూచించారు. అనంతరం పుల్లా నరసింహులు మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ పోరంబోకు స్థలంలో 40 మంది పేదలకు 30 సంవత్సరాల క్రితం స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. 30 సంవత్సరాల నుంచి రోడ్లు లేక, కాలువ లేక, తాగడానికి నీరు లేక కూలి పని చేసుకునే పేదలు అక్కడ నివాసం ఉండి అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఎం పార్టీగా అనేక రకాల పోరాటాలు చేశామన్నారు. అధికారులు మాత్రం చేస్తామని మాట ఇవ్వడం తప్ప ఇప్పటి వరకు చేయకపోవడం బాధాకరమ న్నారు. సి.పి.ఎం పోరాట ఫలితంగా కరెంటు లైన్, మంచినీటి కొళాయి కనెక్షన్స్ ఇచ్చారని గత వారంలో ఇదే విషయంలో కలెక్టర్ ని కలిశామని వారు కూడా పరిశీలిద్దాం అని చెప్పారన్నారు. ఇంటి పట్టాలు మంజూరు చేయాలని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం నాయకులు లక్ష్మణ్, సద్గురు, సుంకులమ్మ, మల్లికార్జున రామాంజనేయులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో భక్తుల రద్దీ

- గదులు దొరకక అవస్తలు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలక్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శిం చుకునేందుకు భక్తుల రద్దీ బాగా పెరిగింది. గదులు దొరకక యాత్రికులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడింది. క్షేత్రానికి శైలేశ్వరం జాతర ఆఖరి రోజు కావడం అక్కడికి వచ్చే భక్తులు శ్రీశైలం క్షేత్రాన్ని కూడా సందర్శిస్తారు. అదేవిధంగా వరుసగా మూడు రోజులు సెలవు దినాలు గుడ్ ఫ్రైడే రెండవ శనివారం ఆదివారం కలిసి రావడంతో స్వామి అమ్మవారిని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండే గాక ఇతర రాష్ట్రాల నుండి చేరుకున్నారు. దర్శనం కోసం ఆలయ అధికారులు మూడు క్యూ లైన్లలో ఉచిత, శీఘ్ర, అతి శీఘ్ర క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. లడ్డు ప్రసాదాలను కోరినన్ని ఇచ్చేందుకు సిద్ధంగా చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌లో ఎప్పటికప్పుడు పరిరక్షించడం జరుగుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉన్నందున కార్యాలయంలో పనిచేసే సిబ్బంది కూడా ప్రత్యేక డ్యూటీలు ఏర్పాటు చేయడం జరిగింది.

గదులు దొరకక యాత్రికులు అవస్తలు

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు వసతి గదులు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడింది. రోజురోజుకు శ్రీశైలం క్షేత్రంలో భక్తుల రద్దీ పెరుగుతూ ఉంది. పెరుగుతున్న భక్తుల రద్దీ అనుకూలంగా వసతి గదులు మాత్రం క్షేత్ర పరిధిలో పెరగడం లేదు. క్షేత్ర పరిధిలో కమ్యూనిటీ పరంగా సుమారు 45 సత్రాలు ఉన్నప్పటికీ సెలవు దినాలు వస్తే గదులన్నీటిలో భక్తులు పూర్తిగా నిండిపోతారు. దేవస్థానం నుండి మాత్రం వసతి గదులు సంఖ్య పెరగడం లేదు. సుమారు 200 గదులు వసతి సముదాయము గణేష్ సదన్ ఇంకా పూర్తి కాలేదు. క్షేత్రానికి వచ్చే ప్రముఖులకు మాత్రం ఏమాత్రం లోటు లేకుండా కావలసినన్ని అన్ని వసతులతో ప్రత్యేక కాటేజీలను షూట్ రూములు కలిగిన సముదాయములను సిద్ధంగా ఉంచడం జరుగుతుంది. సామాన్య భక్తులకి కనీస వసతులు కలిగిన కనీస అద్దెలు కలిగిన సముదాయ భవనం ఒకటి కూడా లేకపోవడం బాధాకరం అని భక్తులు వాపోతున్నారు. సామాన్య భక్తులకు దార్మెంటులతోనే సరిపెడుతున్నారని అంటున్నారు. దేవస్థానంలో హుండీ నింపేది సామాన్య భక్తులే అయిన వారికి వసతి కరువు ఏర్పడుతుందని అంటున్నారు. ఈ విషయాన్ని దేవస్థానం అధికారులు గమనించి సామాన్య భక్తులకు ప్రత్యేక కనీస వసతి కలిగిన తక్కువ అద్దె కలిగిన గదులసముదాయాన్ని ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

పరీక్ష కేంద్రాలను ఆర్‌డిఒ తనిఖీ

ప్రజాశక్తి -ప్యాపిలి

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను డోన్ ఆర్డీవో వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ ఎండలు ఎక్కువ ఉండడంతో విద్యార్థుల పట్ల ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెడిసిన్స్ ఏమేమి ఉన్నాయో తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలకు వెళ్లి విద్యార్థులకు సౌకర్యంగా ఫ్యాన్లు ఉన్నాయా అని పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. సెల్ ఫోన్లు ఎవ్వరు లోపలికి తీసుకుని రాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, మహిళా పోలీస్ జరీనా పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం వద్ద మందులను పరీసీలిస్తున్న ఆర్డీవో వెంకటరెడ్డి

ప్రశాంతంగా ఓపెన్ స్కూల్ పరీక్షలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సార్వత్రిక విద్యాపీఠం పదవతరగతి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు శనివారం జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు సజావుగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ తెలిపారు. జిల్లాలో ఓపెన్ స్కూల్ పదవతరగతి 6 పరీక్షా కేంద్రాలలో 849 మంది విద్యార్థులకు గాను 769 విద్యార్థులు (90.58%), ఓపెన్ స్కూల్ ఇంటర్ 8 పరీక్షా కేంద్రాలలో 1356 మంది విద్యార్థులకు 1246 విద్యార్థులు (91.89 %) హాజరయ్యారన్నారు.

80 మంది పదవతరగతి విద్యార్థులు, 110 మంది ఇంటర్ విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. డిఈఓతో పాటు సార్వత్రిక విద్యాపీఠం జిల్లా సమన్వయకర్త పి.లక్ష్మినారాయణ, ఫ్లయింగ్ స్క్వాడ్లు పరీక్ష కేంద్రాలను సందర్శించారు.

మాట్లాడుతున్న డోన్ ఇన్చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు యాదవ్

14న నారా లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి-ప్యాపిలి

మండలంలో ఈనెల 14వ తేదీ శుక్రవారం లోకేష్ పాదయాత్ర మొదలవుతుందని డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి నాగేశ్వరావు యాదవ్ తెలిపారు. శుక్రవారం వారు టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ డి. రంగాపురం నుంచి నల్ల మేకల ఫల్ల 3.1కిలోమీటర్ల వరకు, నల్ల మేకల పల్లె నుంచి జక్కసాని గుంట్ల 1.4. కిలోమీటర్ల వరకు, జక్కసానిగుంట నుంచి పి.ఆర్ పల్లి 2.6 కిలోమీటర్ల వరకు, పి ఆర్ పల్లె నుండి గుడిపాడు 3 కిలోమీటర్ల వరకు, గుడిపాడు నుండి హెచ్‌ఆర్ పల్లి 3 కిలోమీటర్ల వరకు, హెచ్ ఆర్ పల్లె నుండి మాన్ దొ డ్డి స్టేజ్ 1.6 కిలోమీటర్లు వరకు, మాందొడ్డి స్టేజి నుండి ప్యాపిలికి 5.4 కిలోమీటర్ల వరకు,ప్యాపిలి నుండి కలచట్ల 6కిలోమీటర్ల వరకు, కలచట్ల నుండి ఎస్ రంగాపురం 5 కిలోమీటర్లతో ముగుస్తుం దన్నారు. మండలంలోని టిడిపి కార్యకర్తలు, ప్రజలు, నందమూరి అభిమానులు భారీగా పాల్గొని యువగలం లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలసలరామకృష్ణ, రాఘవేంద్ర, రామసుబ్బయ్య, వెంకటేశ్వర రెడ్డి,రామ్మోహన్ యాదవ్, సుంకయ్య, ప్రసాద్ రెడ్డి, పెద్ద రామాంజనేయులు, సుదర్శన్, నాగేంద్ర, కాంత్ రెడ్డి, రాంభూపాల్ పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని బత్తులూరుపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కుమ్మితి కృష్ణారెడ్డి (48) ఆరోగ్యంతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శనివారం మండలంలోని బత్తులూరుపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కుమ్మితి శివరామిరెడ్డి కుమారుడు కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి వెంట మురళీమోహన్ రెడ్డి, కే .బాల రోషి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

అర్హులైన పేదలందరికీ కుల మతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రత్యేక బుక్‌లెట్లను ప్రతి ఇంటికీ అందజేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మనరాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, గ్రామ వాలంటరీ వ్యవస్థ ద్వారా అర్హులైన పేదలను గుర్తించి ఇంటి వద్దనే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో 95 శాతం హామీలను అమలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అడుగడుగునా అపూర్వ స్పందన లభిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువి రెడ్డి ఓ శేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మీర్జాపురం సర్పంచ్ లాయర్ మహేశ్వర్ రెడ్డి, పేరం సత్యనారాయణ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మొలక రాజారెడ్డి, పేరం సూర్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అభివృద్ధిని చూసి ఆదరించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాములపాడు

ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. శనివారం నాడు జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపెంట, భానకచర్ల భానుముక్కల, మద్దూరు ఎర్రగుడూరు గ్రామాలలో ఎమ్మెల్యే ఆర్థర్ 10 కుటుంబాల చొప్పున ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలపై ప్రజల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అర్హులకు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. పరిపాలనపై ఐదు ప్రశ్నల ద్వారా సమాధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఇష్టం మేరకు వారి ఇంటికి స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ, వైస్ ఎంపీపీ బి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, చౌడయ్య, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, బాలేశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ ముర్తుజా అలీ, రాజన్న, ఎంపీటీసీ బషీర్, అహ్మద్, జబ్బారు, రాములమ్మ, మాజీ సర్పంచ్ బాలు నాయక్, స్వామి దాసు, ఓబన్న గౌడ్, ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషం

- వైసిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబూలాల్

చాగలమర్రి : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతుండడంతోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని, మా నమ్మకం నువ్వే జగనన్న అంటున్నారని వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబూలాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు అన్నారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని 19వ వార్డులో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వారికి అందుతున్నాయా లేదా అని వారి ద్వారానే తెలుసుకుంటున్నామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. జగనన్న ప్రభుత్వానికి అండగా ఉంటే మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాలనీలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు. తమకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ ఇబ్రహీం,మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్, ఎంపీటీసీ ఫయాజ్, వైసీపీ నాయకులు కిరణ్,మాబు పీరా, ముల్లా ఖాదర్ బాషా,అబ్దుల్, పెయింటర్ రఫీ,బ్రాందీన్, సయ్యద్ బాషా, మాముద్,రమణయ్య,క్రిష్ణంపల్లె మాబు, రమణయ్య, షెక్షావలి, ఇబ్రహీం, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** జగన్‌నన్నే మా భవిష్యత్తు కార్యక్రమం బేతంచెర్ల పట్టణం హనుమాన్ నగర్ కాలనీలో వైయస్సార్ పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీ నాయకులు, హనుమాన్ నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందుతాన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే భవిష్యత్తులో వైయస్సార్ పార్టీ ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల గ్రామ సచివాలయం కన్వీనర్లు వలి బాష, సాయి వాలంటీర్లు మధు, దేవమణి, షడ్రక్, తదితరులు పాల్గొన్నారు.

స్టిక్కర్లు అతికిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

చాగలమర్రి : మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

భారత్ జోడో యాత్ర ఉత్తరాలు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు

- ఎపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఏపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్యాలు లు అన్నారు. యువ నాయకుడు మాజీ ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు దిగ్విజయంగా పూర్తి చేసిన తర్వాత చెయ్యి చెయ్యి కలుపుదాం కాంగ్రెస్ పార్టీని బలపరుద్దాం అనే కార్యక్రమంలో భాగంగా శనివారం బొమ్మల సత్రం క్రాంతి నగర్ ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు భారత్ జోడో యాత్రకు సంబంధించిన ఉత్తరాలను అందజేశారు. డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్యాలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ మీద అనర్హత వేటు వేసిన తర్వాత ప్రజలలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ స్వర్గీయ రాజీవ్ గాంధీ కుటుంబం మీద మరింత ప్రేమ అనురాగాలు పెరిగాయన్నారు. ఈ దేశంలో నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని అందడంతో ప్రజలందరికీ చూపు కాంగ్రెస్ వైపే చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకట్టు వాసు, మైనార్టీ నాయకులు చాబోలి సలాం, తదితరులు పాల్గొన్నారు.

భూమా అఖిలప్రియను కలిసిన తులసి రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రముఖ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి మాజీ మంత్రి భూమా అఖిలప్రియను మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి తన అనుచరులతో కలిసి మర్యాద పూర్వకంగా వచ్చి మాజీమంత్రి భూమా అఖిలప్రియను, యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డిని, భార్గవ్ రామ్‌ని కలిసి పలు అంశాలపై చర్చించారు. టిడిపిలో చేరడంపై వారితో మంతనాలు జరిపినట్లు మాజీ మంత్రి అఖిల ప్రియ కార్యాలయం వర్గాలు వెల్లడించాయి.

అఖిలప్రియకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు ఏ రణధీర్

కేంద్ర ద్రోహానికి వ్యతిరేకంగా పోరు

- 14 నుంచి 30 వరకు ప్రచార యాత్రలు
- జయప్రదం చేయండి: వామపక్షాలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అన్యాయం, వివక్షపూరిత విధానాలు, ద్రోహానికి వ్యతిరేకంగా పోరాడాలని, మతోన్మాదాన్ని నిలువరించడానికి అన్ని పార్టీలు ముందుకు రావాలని సిపిఐ తాలూకా కార్యదర్శి కే శ్రీనివాసులు, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు ఏ. రణధీర్, నరసింహ నాయక్‌లు కోరారు. శనివారం పట్టణంలోని డాక్టర్ ఏ ధనుంజయ మీటింగ్ హాల్ నందు ప్రచార యాత్ర జయప్రదానికై సిపిఎం, సిపిఐ నాయకుల ముఖ్యుల సమావేశం రజాక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయాలి కానీ, రాజీ పడటం ద్వారా కాదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ దుర్మార్గ విధానాలపై సిపిఎం, సిపిఐ పార్టీలు ఉమ్మడి ప్రచార భేరి కార్యక్రమం ఈనెల 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఆత్మకూరు పట్టణంలో, మండలంలో నిర్వహిస్తున్నామన్నారు. బిజెపి ద్రోహానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై పోరుకు సిద్ధం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం. రజాక్, డి. రామ్ నాయక్, సద్దాం హుసేన్, సి. వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు ప్రసాద్, అహమ్మద్ హుషన్, స్వాతి, వెంకట శివుడు, వలి, తదితరులు పాల్గొన్నారు.

వారంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-డోన్

పంపు హౌస్ ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

పట్టణంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను వారం రోజుల్లో పరిష్కరి స్తామని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. శనివారం పట్టణంలోని పేరంటాలమ్మ గుడి దగ్గర ఉన్న ఫిల్ట రేషన్ ప్లాంట్ నందు గల పంప్ హౌస్‌ను మున్సిపల్ ఏఈ జనార్ధన్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరంటాలమ్మ గుడి దగ్గర ఉన్న ఫిల్ట రేషన్ ప్లాంట్‌లో 75 హెచ్‌పి పంప్ సెట్ ఇంపెల్లర్ పగిలి పోయినందు వల్ల కొండపేట,చిగురుమానుపేట,జెండాకట్ట కాలనీలకు వారం రోజులు పాటు తాగునీటి సమస్య ఉంటుందని తెలిపారు. కొండపేట, చిగురుమానుపేట,జండకట్ట వీదులకు సంబంధించిన వాటికి పాత పంప్ హౌస్ నుండి, మరియు నీటి టాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. పగిలిపోయిన ఇంపెల్లర్‌ను వారం రోజుల్లో తయారు చేయించి ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండడానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయా కాలనీల ప్రజలు సహకరించాలని కోరారు.

మాఫియాకు అడ్డం వైసిపి పాలన

- మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ

ప్రజాశక్తి - శిరివెళ్ళ

మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ

అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి సాగు గతంలో ఎన్నడూ లేని విధంగా అధికమై, మాఫియా లాగా వైసిపి ప్రభుత్వం పాలన ఉందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 14వ వార్డులో శనివారం నాడు ఆరాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని మండల టీడీపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రాష్ట్రంలో 4 ఏళ్ల నుండి వైసీపీ పాలనలో గంజాయి, సాగు పెరిగిందని అందుకు నమోదైన పోలీస్ కేసులే నిదర్శనం అన్నారు. రెగ్యులర్‌గా వస్తున్న పెన్షన్ తీసివేసి, అర్హత వున్నా కొత్త పెన్షన్ మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో తప్పుల తడకగా హౌస్ టాక్స్‌లు వేసి ప్రజలను నిలువుదోపిడీ చేశారని విమర్శించారు. భూ కబ్జాలు, లాండ్ మాఫియా, ఇసుక మాఫియా, రాష్ట్రంలో నిరుద్యోగులు పెరుగుతున్నారన్నారు. నిత్యవసర సరుకుల ధరలు అమాంతం పెంచేసి పేదవారి కడుపు కొడుతున్నారని విమర్శించారు. అకాల వర్షాల వల్ల నియోజక వర్గంలో పలు మండలాల్లో మొక్కజొన్న, మినుము వేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని కానీ ఒక వర్గం వారికే ప్రభుత్వం న్యాయం చేస్తూ అనగారిన వర్గాలకు, బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి రాష్ట్రాన్ని అరాచక పాలన నుండి కాపాడుకోవాలన్నారు. శిరివెళ్లలోని పలు వార్డులో పలు చోట్ల డ్రైనేజీ కాలువలు తీయలేని స్థితిలో స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ఉన్నారని ఆరోపించారు. పవిత్ర రంజాన్ మాసం లో ముస్లిం మైనారిటీలకు తెలుగు దేశం హయాంలో రంజాన్ తోఫా ప్రతి పేదవాడికి అందించామని, దుల్హన్ పథకం అమలు చేశామని, కానీ ఒక్క ఛాన్స్ అని సీఎం అయిన జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలను ఇబ్బందులు పెట్టడమే కాకుండా అధిక ధరలతో రాష్ట్రాన్ని మొత్తం దోచుకుంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు యామా శ్రీనివాసులు, ఎంపీటీసీ కమతం జయ రామిరెడ్డి,నాయకులు రామ, పిపి లింగమయ్య, శీలం లక్ష్మి ప్రసాద్, సర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి, తెలుగు యువత అబుబకర్ సిద్ధిక్ బి.ఎం.డి రఫీ, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

మజ్జిగ పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు శేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని గొడెగనూరు గ్రామంలో టిడిపి నాయకులు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతి వేడుకల్లో భాగంగా నరసింహస్వామి భక్తులకు శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల నుంచి ఆహోబిళం వెళ్లే నరసింహస్వామి భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామచంద్రారెడ్డి, లింగారెడ్డి, రామసుబ్బయ్య, జమాల్, చంటివీరయ్య, లక్ష్మినారాయణ రెడ్డి,రమేష్, నరసింహుడు పాల్గొన్నారు. **పాములపాడు :** పదవతరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు మాజీ ఎంపీపీ, భానుముక్కల సర్పంచి బి.కృష్ణవేణి భర్త బండ్లమూరి వెంకటేశ్వరరావు మజ్జిగ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎండాకాలం కావడంతో ఎలాంటి వడదెబ్బకు గురికాకుండా పరీక్షల టైంలో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కాజా, మైనార్టీ నాయకులు మహమ్మద్ గని పాల్గొన్నారు.

గుమ్మడికాయపై జీసస్ చిత్రం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఈస్టర్ పండగను పురస్కరించుకొని ఆళ్లగడ్డ చిత్రకారుడు విజయ్ శనివారం గుమ్మడి కాయపై యేసుక్రీస్తు చిత్రాన్ని చిత్రీకరించాడు. ఏసుక్రీస్తు సిలువ మరణం చెందిన తర్వాత ఈస్టర్ సందర్భంగా ఏసుప్రభు మరల తిరిగి జన్మించారని ఈ సందర్భంగా విజయ్ గుమ్మడికాయపై గీసిన ఏసు చిత్రం ద్వారా తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా టిఆర్ జగన్నాథరెడ్డి ఏకగ్రీవం

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా టీ ఆర్ జగన్నాథరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఖాలీద్ బిన్ మహమ్మద్, ఉప ఎన్నికల అధికారి విజయ భాస్కర్ లు తెలిపారు. శనివారం బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులు మాట్లాడుతూ బార్ అసోసియేషన్‌లో జరుగుతున్న ఎన్నికల్లో అధ్యక్షులుగా టి.ఆర్.జగన్నాథ రెడ్డి, లైబ్రరీ సెక్రటరీగా జి. విక్రమ్, కోశాధికారిగా ఎస్. అల్లావుద్దీన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి పదవికి ఇద్దరు సభ్యులు, ఉపాధ్యక్ష పదవికి 3 సభ్యులు నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. ఈనెల 10 వ తేదీ సోమవారం ఎన్నికలు జరిపి అదే రోజు ఫలితాలు తెలియజేస్తామని వారు తెలిపారు. రెండవసారి తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సీనియర్ న్యాయవాదులకు, బార్ సభ్యులకు అధ్యక్షులు జగన్నాథరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపిలో చేరి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తగదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి శంసుల్ హక్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అనుభవించి ఇప్పుడు ఆ పార్టీని విమర్శించడం ఎంతవరకు సబబు అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి తన ఆస్తుల్ని కాపాడుకోవాలని బిజెపిలో చేరారని, మునిగిపోయే పడవలో కాలు పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి అధికారంలోకి రాకముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీలన్నింటినీ విస్మరించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని , పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పిన హామీలు ఇంతవరకు జరగలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని తద్వారా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్నారు. ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలన్నారు.

మౌజన్, ఫేస్‌మామ్‌లకు దుస్తుల పంపిణీ

మౌజన్ ఫేస్ మామ్ లకు దుస్తులను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్ట ణంలోని మసీదులలో పనిచేస్తున్న మౌజన్, ఫేస్ మామ్‌లకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి దుస్తుల పంపిణీ చేశారు. శనివారం పట్టణంలోని అన్ని మసీదులకు వెళ్లి ఆదివారం ఈ నెల 9వ తేదీన ఇఫ్తార్ విందు ఇస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ముస్లిం సోదరులకు లకు తెలిపారు. మసీదులలో పనిచేస్తున్న మౌజన్, ఫేస్ మామ్‌లకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని మసీదులలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఈనెల తొమ్మిదవ తేదీన ఇఫ్తార్ విందు ఇవ్వనున్నట్లు తెలిపారు. శుభప్రదమైన పవిత్ర మాసం రంజాన్,ఉపవాస దీక్షలు పాటిస్తూ సహనం, సమయస్ఫూర్తి,ఆదరణ,ఆచరణలో అందరికి రంజాన్ యొక్క ఔన్నత్యాన్ని ,లేనివాడికి ఆకలి బాధ ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరికి తెలియచేసే విధంగా ఆనాడు మహమ్మద్ ప్రవక్త మార్గ నిర్దేశం చేశారని తెలిపారు. ఈనాటికి కూడా వారి మాటలు శిరోధార్యం కనుక ప్రపంచానికి చాటి చెప్పిన ఆదర్శమూర్తి,మార్గదర్శి,ఈ పుణ్యప్రదమైన నెలలో తనవంతు సహాయంగా ఉపవాసం ఉన్న సోదరులకు వారి వారి ప్రార్థన మందిరా లలో (మసీదు) ఈనెల 9 తేదీ ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని మసీదుల్లో ఉన్న గౌరవ మౌజాన్, పేష్మాం లకు దుస్తులు పంపిణీ చేసి ఇఫ్తార్ విందు స్వీకరించాలని కోరినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు కాట్ రెడ్డి మల్లికార్జున రెడ్డి, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు అన్వర్ సాహెబ్, అల్తాఫ్ హుస్సేన్, టిప్ టాప్ కలాం, హాజీ, రఫీ, పట్టణ ముస్లిం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల పట్టణంలోని ప్రబోధ సేవా సమితి సభ్యులు కొండారెడ్డి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, బేతంచర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి సభ్యులు కొండారెడ్డి క్యాలెండర్ అందులోని అంశాలను ఆర్థిక మంత్రికి, ప్రముఖులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి ధర్మవరం కమిటీ అధ్యక్షుడు రామాంజనేయులు, కమిటీ సభ్యులు మద్దిలేటి, వెంకటేశ్వర్లు, రామానాయుడు, తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి వాణిశ్రీ అన్నారు. ప్యాపిలి 4వ సచివాలయంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ విధానం ద్వారా ప్రజలకు బిపి, షుగర్ రక్తహీనత, ఓపి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా "అందరికి ఆరోగ్యం "(హెల్త్ ఫర్ ఆల్) ప్రపంచ ఆరోగ్య సంస్థ అనే నినాదంను గురించి అవగాహన కల్పిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం,పరిశుభ్రమైన మంచి నీరు, శుభ్రమైన ఆహారం ను, తీసుకోవాలెనని,జీవన విధానములో పోషకాహారం తీసుకోవడం,వ్యాయామంను దినచర్యగ అలవరచు కోవలెనని,అనారోగ్య సమస్య ఏర్పడిన వెంటనే వైద్యున్ని సంప్రదించి చికిత్స తీసుకోవాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమములను ఉపయోగిం చుకొని అందరు ఆరోగ్యంగా ఉంటే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర గౌడ్, సూపర్ వైజర్ గంగాదేవి, ఎంఎల్‌హెచ్‌పి మల్లేశ్వరి, రోజా, 104, ఆశ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామం నివాసి దండగల ఆంజనేయులు కుమారుడు దండుగల శివుడు (37) మానసిక స్థితి సరిగా లేక ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మృతుడు శివుడికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. గత ఏడు సంవత్సరాల క్రితం భార్య చనిపోవడం, అంతేకాక పిల్లల్ని పోషించుకోవడం ఇబ్బంది పడుతూ దిగాలుగా ఉండేవాడని మృతుని తల్లిదండ్రులు కుమారుడైన శివుడికి ధైర్యం చెబుతూ పిల్లల పోషణని పోషణ తాము చూసుకుంటామని ధైర్యం చెప్పినా మానసికంగా బాధపడుతూ ఉండేవాడు. శుక్రవారం రాత్రి ఇంటి ముందర ఉన్న టేకు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులు ఉదయం లేచి చూడగా చెట్టుకు శివుడు మృతదేహం వేలాడుతుండగా చూసి చుట్టుపక్కల వారి సహాయంతో కిందికి దించి చూడగా అప్పటికే చనిపోయిన్నట్లు గుర్తించారు. తల్లిదండ్రులిద్దరూ చనిపోవడం పట్ల పిల్లల ఆర్తనాదాలు చూపరులను కలిసివేసింది. బేతంచర్ల మండలం హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సమాజాభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి - బేతంచెర్ల

ప్రస్తుత పరిస్థితుల్లో సమాజాన్ని అభివృద్ధి చేయడమే ముఖ్య ధ్యేయమని బేతంచెర్ల రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జస్వంత్ రెడ్డి, సునీల్ కుమార్ అన్నారు. బేతంచెర్ల పట్టణంలోని హనుమ నగర్ కాలనీలో గల జడ్పీ హైస్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం మైక్ సెట్‌లను స్పీకర్లను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతంచెర్ల మండలంలోని ఆయా పాఠశాల హైస్కూల్ కాలేజీల లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, అందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి రాజశేఖర్, రాజేష్ కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్వాహకులకు విరాళము అందజేస్తున్న దాతలు

ఆలయ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని కొండమాయపల్లి వెలగలపల్లి గ్రామ పొలిమేరలో వెలిసిన శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం దాతలు రూ. 1 లక్ష 11,111 లు విరాళంగా అందజేశారు. రుద్రవరం గ్రామానికి చెందిన కాలంగి చంద్రశేఖర్, ఆయన సతీమణి అమృతవల్లి శనివారం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధికి విరాళంగా నగదును ఆలయ కమిటీ చైర్మన్ సింగతల మధుసూదన రెడ్డి, కోశాధికారి, కానాల ఈడిగ నరసింహులుకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాలంగి శేష ఫణీ, శ్రీనివాసులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు దాతలు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగతల మధుసూదన రెడ్డి, కోశాధికారి కానాల ఈడిగ నరసింహులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

విందులో పాల్గొన్న జిల్లా ఎస్పీ, కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, తదితరులు

ఇఫ్తార్ విందుకు ప్రముఖులు హాజరు

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

బనగానపల్లెలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ హాజరయ్యారు. శనివారం ఎంఐఎం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అమ్మబా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు లాల్ మసీదులో ప్రార్థనలు చేసిన అనంతరం ఇన్చార్జి అమ్మబా ఇంటిలో ఇఫ్తార్ విందుకు కర్నూల్ వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె ప్రజలు హిందువులు, ముస్లింలు సోదర భావంతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బరాయుడు, ఎస్సై రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నియంత్రణ లేకుంటే ముప్పే

- పెరుగుతున్న షుగర్ దుష్ఫలితాలు
- మధుమేహుల్లో 10 శాతం మందిలో దృష్టి లోపాలు
- ఆందోళనకరంగా కిడ్నీ సమస్యలు
- సైలెంట్ హార్ట్ ఎటాక్‌కు దారి తీస్తున్న వైనం

ప్రజాశక్తి - చాగలమర్రి

మధుమేహం నిరంతరం అదుపులో ఉంచుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ముప్పు తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఆహార నియమాలు పాటించడం, సరిగ్గా మందుల వినియోగంతోనే షుగర్ అదుపులో ఉంచుకోగలం. కానీ చాలా మంది మధుమేహానికి సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఉంటున్నారు. దీనివల్ల ఎన్నో దుష్ఫలితాలు చవిచూడాల్సి వస్తుంది. కంటి రెటీనా దెబ్బతినడం, కిడ్నీలు ఫెయిల్యూర్, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్‌తో రోగులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. గుండె జబ్బుల రోగులకు 40 శాతం కిడ్నీ రోగుల్లో 60 శాతం మధుమేహగ్రస్తులేఉంటున్నారు. కంటి రెటీనా దెబ్బతిని చూపు తగ్గిన వారు సైతం నిత్యం పది నుంచి 20 మంది కంటికి ఓపికి వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

చాగలమర్రి మండలంలో రోజు రోజుకు మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరిగిపోవడంతో పాటు దాని కారణంగా వచ్చే వ్యాధులు హెచ్చు మీరుతున్నాయి. ఒకప్పుడు 60 ఏళ్ల తర్వాత మధుమేహ దుష్ఫలితాలు ఉండేవి. కానీ నేడు 40 ఏళ్లకే కిడ్నీలు పాడవడం, పాదాలకు రక్త ప్రసరణ తగ్గడం, సైలెంట్ హార్ట్ ఎటాక్ వంటి వాటికి దారితీస్తున్నాయి. మధుమేహం ఉన్న వారిలో 50 శాతం మందికి తమకు వ్యాధి ఉన్నట్లు గుర్తించడం లేదు. ఏదో ఒక అనారోగ్య సమస్యతో ఆసుపత్రికి వెళితే కానీ బయటపడడం లేదు. ఉన్నట్లు గుర్తించిన వారిలో కూడా 50 శాతం మందే మందులు సక్రమంగా వాడుతూ చక్కెర స్థాయి అదుపులో ఉంచుకోగలుగుతున్నారు.

పెరుగుతున్న రెటీనా సమస్యలు

మధుమేహంతో కంటి రెటీనా సమస్యలు పెరుగుతున్నాయి. ఇటీవల నేత్ర వైద్యుల వద్దకు రెటీనా సమస్యలతో వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నట్లు చెబుతున్నారు. మధుమేహుల్లో కంటి నరం (రెటీనా) చచ్చుబడి పోవడంతో పూర్తిగా దృష్టి కోల్పోతున్నారు. శాశ్వత అంధులుగా మారకముందే గుర్తించడం ఎంతో మేలు అని డాక్టర్లు స్పష్టంగా చెబుతున్నారు.



డయాబెటిస్ చార్ట్

షుగర్ రోగుల్లో క్షయ వ్యాధి

ఒకప్పుడు హెచ్ఐవి సోకిన వారికి క్షయ వ్యాధి ఎక్కువగా సోకేది. కానీ ప్రస్తుతం మధుమేహుల్లో క్షయ ముప్పు ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వాసుపత్రిలోని క్షయ వ్యాధి నిర్ధారణ కేంద్రంలో పది మందికి క్షయ వ్యాధి ఉన్నట్లు నిర్ధారిస్తే వారిలో ముగ్గురు, నలుగురు మధుమేహులు ఉంటున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మధుమేహుల్లో సైతం వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో క్షయ వ్యాధి సోకుతున్నట్లు డాక్టర్లు పేర్కొంటున్నారు. రానున్న రోజుల్లో మధుమేహుల్లో క్షయ వ్యాధి పెనుముప్పుగా మారవచ్చునేది నిపుణుల అంచనా.

గుండె సమస్యలు అధికం

మధుమేహుల్లో రక్తనాళాలు బిరుసుగా మారడంతో గుండెపోటు వచ్చిన విషయం కూడా తెలియని పరిస్థితి నెలకొంటుంది. దీంతో ఒక్కో సమయంలో ప్రాణాలు కోల్పోతున్నారు. చాగలమర్రి మండలంలో కార్డియాలజిస్ట్ లేకపోవడంతో సమీపాన ఉన్న పొద్దుటూరులోని కార్డియాలజిస్టుల వద్దకు వెళుతున్న వారిలో 40 శాతం మంది మధుమేహ గ్రస్తులే ఉంటున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారికి ఎకో చేస్తుంటే అప్పటికే గుండెపోటు వచ్చినట్లు పలువురికి నిర్ధారిస్తున్నారు. ఇలా మధుమేహుల్లో ఉండే సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి.

షుగర్ కంట్రోల్ చేయడం మంచిది



మధుమేహం అదుపులో లేకపోవడం కారణంగా వచ్చే దుష్ఫలితాలతో చికిత్స కోసం రోగులు వస్తున్నారు. మూమెంట్ డిజార్డర్ (షుగర్ లెవెల్స్ 300 నుంచి 500 మధ్య ఉన్నప్పుడు కాళ్లు, చేతులు కొట్టుకుంటూ ఉండడం) మధుమేహ దుష్ఫలితాలతో వచ్చిన వారిని షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. వచ్చిన తరువాత చికిత్స పొందడం కంటే ముందుగానే కంట్రోల్‌లో ఉంచుకోవడం మంచిది.

- ప్రభుత్వ వైద్యాధికారిణి అంజలి

వైద్యుల పర్యవేక్షణ ఎంతో ముఖ్యం

మధుమేహ వ్యాధి ఉన్న వారిలో దుష్ఫలితాలు రాకుండా చూసుకోవడం ఎంతో ముఖ్యం. అందుకు శరీరంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవాలి. వైద్యుని పర్యవేక్షణలో మందులు సక్రమంగా వాడాలి. కనీసం ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్యుడిని సంప్రదించాలి. చాలామంది ఒకసారి పరీక్షలు చేయించుకుని ఏళ్ల తరబడి అవే మందులు వాడుతుంటారు. అలా చేస్తే వ్యాధి అదుపులో ఉండదు. తొలి దశలోనే గుర్తించేందుకు కంటి రెటినా, పాదాల రక్తప్రసరణ, ఈసీజీ, సీరం క్రియాటిన్ పరీక్షలు చేయించుకోవాలి. ప్రస్తుతం మంచి మందులు అందుబాటులోకి వచ్చాయి.

- పిల్లల వైద్యాధికారి ఇమ్రాన్.

వైభవంగా స్వాతి వేడుకలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

సుదర్శన హెూమం నిర్వహిస్తున్న ప్రధానార్చకులు

నల్లమల అరణ్యంలో వెలిసిన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతిని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాలినడకన నల్లమల అరణ్యంలో వెలిసిన నవ నారసింహులను దర్శించుకున్నారు. ఎగువ, దిగువ అహోబిలం ఆలయాల్లో అర్చకులు వేకువజామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ అహోబిల ఆలయంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం కొలువు ఉంచి స్వామి, అమ్మవార్ల ఎదుట సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వాతి సుదర్శన హోమం నిర్వహించారు. పూర్ణాహుతి ముగియగానే హోమం నుండి వెలువడిన కాటుకను, సుదర్శన కంకణాలను భక్తులకు అందజేశారు. ఎగువ అహోబిలంలో స్వామి వారిని క్యూలైన్లలో వేచి ఉండి దర్శించుకున్నారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని, మాజీ శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డిలు స్వాతి నక్షత్రాన్ని పురస్కరిం చుకుని నవ నరసింహులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.